




# రివిజన్ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలి

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**లిఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలి**

**పి ప్రావీణ్య , జిల్లా కలెక్టర్**




**సంగారెడ్డి , నవంబర్ 1 ,** ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. శనివారం ఆయన హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలతో రివిజన్ పురోగతిని సమీక్షించారు.సంగారెడ్డి జిల్లా నుండి కలెక్టర్ పి. ప్రావీణ్య ఎన్నికల సిబ్బందితో కలిసి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# దేశ ప్రజల భవిష్యత్తు బాగుండాలంటే రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలి

**ఆనాడు ఇందిరా గాంధీ ప్రపంచ దేశాలను శాసిస్తే ..ఈనాడు ప్రపంచ దేశాలు ప్రధాన మంత్రి మోడీని శాసిస్తున్నాయి**

**టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**



**సంగారెడ్డి , నవంబరు 1, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** :-దేశ ప్రజల భవిష్యత్తు బాగుండాలంటే రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలని, ఆనాడు ఇందిరా గాంధీ ప్రపంచ దేశాలను శాసిస్తే ..ఈనాడు ప్రపంచ దేశాలు ప్రధాన మంత్రి మోడీని శాసిస్తున్నాయి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు.సంగారెడ్డి స్థానికై బిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జగ్గారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ లో 14 ఎంపి లను, ఆంధ్ర ప్రదేశ్ లో 20 ఎంపిలను గెలిపిస్తే రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారన్నారు.రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే తెలంగాణ అభివృద్ధి కావడం తో పాటు ఆంధ్ర ప్రదేశ్ కు ప్రత్యేక ప్యాకేజీ, వైజాగ్ స్టీల్ ప్లాంట్ సమస్య పరిష్కారం ,పోలవరం పూర్తి అవుతుందని, అందుకని తెలంగాణ, ఏపి ప్రజలు ఇప్పటినుండే ఆలోచన చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.తెలంగాణ లో పదేళ్లు కేసీఆర్, ఏపి లో పదేళ్లు జగన్, చంద్ర బాబులు ముఖ్యమంత్రులుగా ఉండి కేంద్రం లో బీజేపీ కి మద్దతు ఇచ్చినా కేంద్రం నుండి నిధులు తెచ్చి అభివృద్ధి చేయడం లో విఫలం అయ్యారని ఆయన విమర్శించారు.రెండు రాష్ట్రాల ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని దేశ ప్రధానిగా రాహుల్ గాంధీకి మద్దతును ప్రకటించాలన్నారు .భారత దేశం సాఫ్ట్ వేర్, ఐటి రంగాల్లో అభివృద్ధి సాధించిందంటే అందుకు కారణం రాజీవ్ గాంధీ అని, సాఫ్ట్ వేర్, ఐటీ రంగాల్లో ఈనాడు కోట్ల మంది ప్రజలు ఉద్యోగాలు చేస్తున్నారంటే ఆనాడు రాజీవ్ గాంధీ చేసిన కృషే కారణం అని కొనియాడారు .ఈ విషయాన్ని కూడా ప్రజలు గమనించాలని, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం హయాం లో ఉపాధి హామీ పథకం తీసుకువచ్చి దేశ వ్యాప్తంగా గ్రామ గ్రామాన పేదలకు ఉపాధి కల్పించారని ఆయన గుర్తు చేశారు.ఈ పదేళ్ల బీజేపీ ప్రభుత్వం లో మహిళల ఉపాధి, యువతకు ఉద్యోగాలు, పేదలకు న్యాయం జరిగిందా అని ఆయన ప్రశ్నించారు. విదేశాల్లోని నల్లధనం తీసుకువచ్చి ఒక్కొక్కరి బ్యాంక్ అకౌంట్ లో 15 లక్షలు వేస్తానని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ని దేశ ప్రజలు ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు.కేసీఆర్, జగన్, చంద్రబాబు లు మోడీ నీడలోనే పాలన కొనసాగించారని ఎద్దేవా చేశారు.3 మాట ఇస్తే మాట మీద నిలబడే వ్యక్తి రాహుల్ గాంధీ , రాహుల్ గాంధీ కుటుంబం అని జగ్గారెడ్డి అన్నారు. ఈ సమావేశంలో సంగారెడ్డి మాజీ ఎంపీపీ ఆంజనేయులు, కాంగ్రెస్ కమిటీ యువత అధ్యక్షులు కూన సంతోష్ , నాయకులు కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అరణ్యం ఆనందం.. ఆహ్లాదం

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** కుటుంబ సభ్యులతో సెలవు దినాన పర్యావరణ ఆనందాలను ఆస్వాదించడానికి (ఎకో టూరిజం), అర్బన్ పార్క్ ఆనందం ఆహ్లాదకరమని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. నర్సాపూర్ పట్టణ సమీపంలోని అరణ్య ప్రాంతంలో సుమారు 252 హెక్టర్ లలో అతి నూతన టెక్నాలజీతో రూపొందించిన అర్బన్ పార్కులోని కాటేజీలను మంత్రి కొండ సురేఖ, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, కలెక్టర్ రాహుల్ రాజ్, అది నాకు కలెక్టర్ నగేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యి కాటేజీలను ప్రారంభించారు. పార్కులలో అతి నూతన టెక్నాలజీలతో రూపొందించిన లగ్జరీ సదుపాయాలు, పిక్నిక్ స్పాట్స్, ఈవెంట్ ఫెసిలిటీస్, పచ్చదనం లాంటివన్ని సందర్శకులను ఆకట్టుకుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ సెక్రెటరీ పర్యావరణం అడవులు సైన్స్ అండ్ టెక్నాలజీ హమ్మద్ నదీమ్ ,ప్రధాన అటవీ సంరక్షణ అధికారి సువర్ణ, అటవీ సంరక్షణ అధికారి ప్రియాంక వర్గీస్,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, మృగవని గ్రూప్ ఆఫ్ రిసార్ట్స్ ఎండి విష్ణు చైతన్య రెడ్డి ,జిల్లా అటవీ అధికారి జోజీ, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్ పాల్గొన్నారు.

# ధర్మానికి పుట్టినిల్లు భారతదేశం

- ప్రపంచానికి జ్యోతివలె మార్గాన్ని చూపించేది హిందూ ధర్మం
- చింతలను పారద్రోలడానికి దైవనామస్మరణ ఏకైక మార్గం
- పరిపూర్ణ విశ్వాసం ఉన్న వారి గుండెలనిండా హరి ఉన్నాడు
- హరి అన్నింటా నిండి ఉన్నాడని నిరూపించిన గొప్ప భక్తుడు ప్రహ్లాదుడు
- మాయశక్తి ఫోనుకు పిల్లలను దూరంగా ఉంచాలి
- పిల్లలకు భగవద్గీత వినోదాత్మకంగా నేర్పాలి
- మనిషిలోని రాక్షస గుణం తొలగిన నాడే భగవంతుడు అంతటా అగుపిస్తాడు
- ఆశీప్రసంగంలో సర్వేశ్వర శివయోగి
- జోగిపేట లో కన్నుల పండుగగా కార్తీక దీపోత్సవం

మిగతా 2లో




**అందోలు, నవంబర్ 01 (ప్రజాజ్యోతి):**
కార్తీక మాసం తొలి ఏకాదశి సందర్భంగా జోగిపేట పట్టణంలో దార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం కార్తీక దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన దుద్యాల మఠ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సర్వేశ్వర శివయోగి స్వామి పాల్గొని ఆశీప్రసంగం చేశారు. ఈ సందర్భంగా భక్తులనుద్దేశించి ప్రవచిస్తూ.. ప్రపంచానికి జ్యోతివలె మార్గాన్ని చూపించేది హిందూ ధర్మము. ధర్మానికి, భక్తులకు పుట్టినిల్లు భారతదేశం అంటూ ఇంతటి గొప్ప ధార్మిక దేశంలో మనం జన్మించడం మన పూర్వజన్మ సుకృతం అన్నారు. చింతలను పారద్రోలడానికి దైవనామస్మరణ ఏకైక మార్గం. పరిపూర్ణ విశ్వాసం ఉన్న వారి గుండెలనిండా హరి ఉన్నాడు. మంచి మనసుతో ప్రార్థిస్తే భగవంతుడు అన్నింటా అగుపాస్తాడని భక్త ప్రహ్లాదుడు నిరూపించాడన్నారు. మానవ పుట్టుకకు పరమార్థం ఎరిగి ధర్మ మార్గంలో ప్రయాణించాలి.
జీవుడనే జ్యోతి శరీరము నుండి తొలగిపోకముందే సత్యాన్ని గ్రహించి మన పిల్లలకు నేర్పాలి. తల్లిదండ్రుల ఆశీర్వాదం ఉంటే సకల దేవతల అనుగ్రహం లభిస్తుంది.

## శ్రీ సప్త సంతాన నాగేశ్వర స్వామి విగ్రహానికి అందరూ ప్రతిరోజూ పూజలు చేయాలి

**శ్రీ రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద స్వామి**



**సంగారెడ్డి , నవంబర్ 1 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** :-శ్రీ రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద స్వామి వారి కరకమలములచే ప్రతిష్ఠ గావింపబడిన శ్రీ సప్త సంతాన నాగేశ్వర స్వామి విగ్రహానికి అందరూ ప్రతిరోజూ పూజలు చేసుకుంటూ విశేషంగా ఆశ్లేష నక్షత్రం రోజు విశిష్ట పూజలు నిర్వహించాలని 27 సార్లు శ్రీ సప్తసంతాన నాగేశ్వర స్వామియైనమః జపము ఇంటివద్ద చేసుకొని ఈ స్వామికి 9 సార్లు ప్రదక్షిణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా శ్రీ తోపాజి అనంత కిషన్ దంపతులు ప్రతిరోజూ పూజలు చేస్తూ.. శ్రీ మడేల్ మహరాజ్ పూజలు కూడా చేస్తూ.. విద్యాపీఠం ప్రతినిధిగా ఇక్కడ పూజ గావించడానికి శ్రీ మాధవానంద స్వామి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే శ్రీ జగ్గారెడ్డి గారు, చైర్మన్ శ్రీమతి నిర్మలా జయప్రకాష్ రెడ్డి గారు, మడేల్ మహరాజ్ స్వామి సేవకులు అంజయ్య, కిషన్ గార్లతో పాటు మ్యాడమ్ రాధాకృష్ణ, జూలకంటి బుచ్చిలింగం, కొంపల్లి విద్యాసాగర్, పుల్లూరి ప్రకాష్, జూలకంటి మల్లేశం, ఆమెటి మహేంద్ర, కృష్ణ, కన్నయ్యగారి మనోహర్, కటకం విజయ్ , రవీందర్, గంగేరి శ్రీహరి, సుధాకర్ మొదలగువారు పాల్గొన్నారు. వైదిక నిర్వహణ శ్రీ పవన్ పంతులు గారి బృందం.

## ధర్మానికి పుట్టినిల్లు భారతదేశం

**అందోలు, నవంబర్ 01 (ప్రజాజ్యోతి):**
ధార్మిక శక్తి నిలబడాలంటే భవిష్యత్తు తరాలకు కాపాడుకోవాల్సిన ఆవశ్యకత గురించి, హిందువులు సంఘటితం కావాల్సిన ఆవశ్యకత గురించి నొక్కిచెప్పారు. భక్తులకు భగవంతునికి వారధిగా నిలిచే పోస్ట్ మాస్టర్ వంటి బ్రాహ్మణులను మనం గౌరవించాలని సూచించారు. జ్ఞానమనే జ్యోతి మన హృదయంలో వెలిగించి దైవాన్ని తెలుసుకున్న నాడే సర్వసంపదలు సిద్ధిస్తాయని ప్రబోధించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మరో ప్రముకులు ఆర్ఎస్ఎస్ విభాగ్ సంచాలక్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ..మన వారసులందరినీ హిందూ ధర్మం రక్షకులుగా తీర్చిదిద్దాలి. ప్రపంచానికి అన్నం పెట్టిన దేశం మన భారత దేశం. ప్రపంచానికి సంస్కార ఔన్నత్యాన్ని పరిచయం చేసిన ఘనత భారతావనికి దక్కుతుందన్నారు. హిందూధర్మం మతాలు మార్చుకోమని ఏనాడు చెప్పలేదన్నారు. ప్రతిప్రాణిలో జీవుడు ఉన్నాడని నమ్మే ధర్మం హిందూధర్మం. సర్వే జనా సుఖినోభవంతు అని కాంక్షించే గొప్ప ధర్మం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తాం. హిందూధర్మం జోలికి వస్తే ఊరుకోబోమంటూ హిందూ సమాజానికి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో పుర ప్రముఖులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జనం మెచ్చిన లీడర్ మెదక్ ఎమ్మెల్యే





### మెదక్ ను అభివృద్ధి వైపు తీసుకెళ్తున్న యువ నేత

### ఎమ్మెల్యే కు సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళలాంటివి

### మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్

### మెదక్ లో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు




మెదక్ (ప్రజాజ్యోతి)నవంబర్ 1: మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ జనం మెచ్చిన లీడర్ అని
మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ కొనియాడారు. మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ లోని వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, మహాదేవాలయమైన చర్చి, పిట్లం బేస్ దర్గా లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో కేక్ కట్ చేసి పంచిపెట్టారు.ఈ సందర్భంగా చంద్రపాల్ మాట్లాడుతూ దేశంలోనే అతిచిన్న వయసులోనే ఎమ్మెల్యే గా గెలుపొందిన న గొప్ప లీడర్ డాక్టర్ మైనం పల్లి రోహిత్ అని తెలిపారు. ఎమ్మెల్యే కు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలాంటివని, మెదక్ ను అభివృద్ధి వైపు తీసుకెళ్తు న్నారని అయన పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు ఏండ్ల లోనే వందలాది కోట్ల రూపాయలు తీసుకువచ్చి మెదక్ అభివృద్ధి కొరకు కంకణబద్ధుడై పనిచేస్తున్నారని తెలిపారు.మెదక్ అభివృద్ధి విషయంలో ఏలాంటి రాజీ లేకుండా పక్కా ప్రణాళిక తో ఎమ్మెల్యే యాక్షన్ ప్లాన్ తో ముందుకెళ్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో ఉండి మెదక్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ఆకాంక్షిస్తూన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ గూడూరి కృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ చౌదరి, మధుసూదన్ రావ్, బొజ్జ పవన్,దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, శివ రామ కృష్ణ, శంకర్ గౌడ్,బొద్దుల కృష్ణ,మహిపాల్, పరుశరామ్ గౌడ్, సమీ, మహేందర్ రెడ్డి, లల్లూ,గాడి రమేష్, స్వరూప,తదితరులు పాల్గొన్నారు.

# నేడు వీరశైవలింగాది లింగ బలిజ కార్తిక వనభోజనాలు

### వనభోజనాలకు అందరూ ఆహ్వానితులే

### -వీరశైవ లింగాయత్ లింగ బలిజ జిల్లా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల మల్లికార్జున్ పాటిల్



సంగారెడ్డి , నవంబర్ 1 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-
వీరశైవ లింగాయత్, లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జరుగుతున్న కార్తీక వనభోజనాలకు వీరశైవ లింగాయత్, లింగబలిజ కుల బాంధవులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వీరశైవలింగాయత్ లింగ బలిజ జిల్లా అధ్యక్షులు పృధ్వీరాజ్, ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల మల్లికార్జున్ పాటిల్ లు కోరారు.

ఈ సందర్భంగా శనివారం తమ సంఘ నాయకులతో కలిసి ఆహ్వాన పత్రికలను ఇచ్చి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కార్తీక మాసం ఎంతో పవిత్రమైనదని ఈ మాసంలో హరిహరులకు చేసే దీపారాధన, పూజలు పవిత్రమైనవి అని దీపారాధనలు నిర్వహించి భక్తులు తన భక్తిని చాటుకుంటారని అన్నారు.

ప్రతి సంవత్సరం సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే కార్తీక వనభోజనాలు ఈ సంవత్సరం కూడా కార్తీక్ వనభోజనాలను ఈనెల 2 అనగా ఆదివారం రోజున నిర్వహించడానికి కమిటీ సభ్యులు నిర్ణయించారని అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.


వనభోజనాలు మంజీరా డ్యాం వద్దగల గంగా సహిత ఉమామహేశ్వర శివాలయం లో కార్యక్రమాలు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమానికి ప్రముఖులు, ముఖ్య అతిథులుగా బర్దిపూర్ ఆశ్రమం పీఠాధిపతులు పూజ్యులు శ్రీశ్రీశ్రీ ష. బ్ర. 1008 మహంతి మహా మండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ స్వాములు , తంగడపల్లి పరమ పూజ్యులు శ్రీశ్రీశ్రీ ష. బ్ర. 108 శివయోగి శివచార్య స్వాములు, ధనసిరి పరమ పూజ్యులు
శ్రీశ్రీశ్రీ ష. బ్ర. 108 వీరేశ్వర వీరేశ్వర శివాచార్య స్వాముల వారిచే ప్రవచనాలు ఉంటాయన్నారు.

అలాగే ఈ కార్యక్రమానికి జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, జైరాబాద్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ , తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి , మాజీ ఎంపీ బీబీ పాటిల్, సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వెన్న ఈశ్వరప్ప, సంఘం రాష్ట్ర అధ్యక్షులు పట్లోళ్ల సంగమేశ్వర్ తదితరులతోపాటు ఇంకా ప్రముఖుల హాజరవుతున్నారని కావున సంఘ సభ్యులందరూ సకాలంలో విచ్చేసి కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు శివ, చంద్రశేఖర్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు ను పరామర్శించిన జైపాల్ నాయక్



**అందోలు, నవంబర్ 01, (ప్రజా జ్యోతి):**పితృవియోగంతో బాధపడుతున్న తెలంగాణ రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావును గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్ల అధ్యక్షులు జైపాల్ నాయక్ శనివారం వారి స్వగృహం హైదరాబాద్ లో పరామర్శించరు. హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవల మృతి చెందగా జైపాల్ నాయక్ హరీష్ స్వగృహానికి వెళ్లి తన్నీరు సత్య నారాయణ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరీష్ రావు కుటుంబానికి తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సుదర్శన్, మాజీ ఉప సర్పంచ్ ప్రకాష్ నాయక్, అరుణ్ నాయక్ లు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ



రాయికోడ్ నవంబర్ 1 (ప్రజాజ్యోతి) రాయికోడ్ పోలీస్టేషన్ ను జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ శనివారం సందర్శించి,తనిఖీ చేశారు. అనంతరం పోలీస్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.పోలీస్టేషన్ పరిసరాలు,రికార్డ్స్ ను, తనిఖీ చేసి పోలీస్టేషన్ రిసెప్షన్, లాకప్,మెన్ బ్యారేక్,టెక్నికల్ రూం పరిశీలించారు. పోలీస్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు, పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను ఎస్సై చైతన్య కిరణ్ ని అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ,ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించే దిశగా త్వరితగతిన సిబ్బందిని కేటాయించి బాధితులకు తగ న్యాయం చేయాలని సూచించారు.సస్పెక్ట్ ప్రతి కదలికపై నిఘా పెట్టాలని, నేరాల అదుపుకు పటిష్టమైన గస్తీ పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. డయల్ 100 కాల్స్‌కి వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలని,ప్రతి సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.వారి వెంట జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్,సిఐ హనుమంతు, ఎస్సై చైతన్య కిరణ్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### మాదకద్రవ్యాలఅక్రమ రవాణాపై కఠిన చర్యలు : అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు)చంద్రశేఖర్




**సంగారెడ్డి, నవంబరు 1 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మార్గదర్శకత్వంలో జిల్లా యంత్రాంగం సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.

శనివారం ఎమ్మెన్నార్ వైద్య కళాశాలలో నిర్వహించిన నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యాసంస్థల్లో యాంటి డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. సంగారెడ్డిని మాదకద్రవ్య రహిత జిల్లాగా మలచడం లక్ష్యమని స్పష్టం చేశారు.

నషా ముక్త్ భారత్ అభియాన్ ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా సంక్షేమాధికారి కె.లలితా కుమారి తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేందుకు " మిషన్ పరివర్తన " కార్యక్రమం ద్వారా పలు అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. మాదకద్రవ్యాలను సేవిస్తున్న లేదా విక్రయిస్తున్నవారి వివరాలను హెల్ప్‌లైన్ : 14446 కు తెలియజేయాలని సూచించారు. అనంతరం నషా ముక్త్ భారత్ కు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాదక ద్రవ్యాలు మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నాటక కళా ప్రదర్శన ద్వారా మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు.. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు, జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి ఖాసిం బేగ్, వైద్య కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, దివ్యాంగుల శాఖ సిబ్బంది, నషా ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ఉమేరా, సహిష్ట, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ అనుమతుల జారీకి కీలక ఆధారం

### ...జిల్లా చిన్న తరహా ఖనిజాల సర్వే నివేదిక
### జిల్లా ప్రజలు సలహాలు సూచనలు
### వెబ్సైట్లో నమోదుకు అవకాశం
### 21 రోజుల వరకు వెబ్సైట్లో నమోదు చేయవచ్చు

**సంగారెడ్డి , నవంబర్ 1 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** సంగారెడ్డి జిల్లాలోని చిన్నతరహా ఖనిజాల మైనింగ్, క్వారీ లీజుల మంజూరుకు అవసరమైన పర్యావరణ అనుమతుల జారీకి కీలక పత్రంగా ఉపయోగపడే జిల్లా సర్వే నివేదికను ప్రజాభిప్రాయం కోసం అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు గనులు భూగర్భశాఖ సహాయ డైరెక్టర్ రఘు బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలో కొత్త క్వారీ లీజులు మంజూరు చేయాలన్నా, ఇప్పటికే నడుస్తున్న లీజుల పునరుద్ధరణ చేయాలన్నా పర్యావరణ అనుమతి తప్పనిసరి అని ఆయన పేర్కొన్నారు. ఇందుకోసం రాష్ట్ర స్థాయి పర్యావరణ ప్రభావ అధ్యయన సంస్థ పరిశీలనలో, ఈ సర్వే నివేదిక కార్యదీపికగా, రిఫరెన్స్ డాక్యుమెంట్‌గా ఉపయోగపడుతుందని తెలిపారు.కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ మరియు సుప్రీం కోర్టు మార్గదర్శకాల మేరకు రూపొందించిన ఈ నివేదికలో ం లిజిల్లా ఖనిజ వనరులు ●ఉన్న క్వారీ లీజుల వివరాలు లిభౌగోళిక స్వరూపం లివాతావరణం– వర్షపాతం, ●లివాగులు– నదులు ● అటవీ ప్రాంతాలు. ఇలాంటి సమగ్ర పొందుపరిచినట్లు తెలిపారు.ప్రజలు ఈ నివేదికపై తమ అభిప్రాయాలు, సూచనలు 21 రోజుల్లోగా సమర్పించవచ్చని తెలిపారు. అనంతరం అందిన సూచనలను పరిశీలించి అంతిమ జిల్లా సర్వే నివేదికను SEIAAకు పంపనున్నట్లు చెప్పారు.

# పైసల్ వసూళ్లు మెండుగా

### అసౌకర్యాలు నిండుగా...
### డాన్ బాస్కో స్కూల్ యాజమాన్యం
### నిద్రమత్తులో మండల జిల్లా అధికారులు
### ఆవేదన వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు

పెద్ద శంకరంపేట్ (ప్రజాజ్యోతి) మండల కేంద్రంలో డాన్ బాస్కో స్కూల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని కానీ పిల్లలకు ఎలాంటి సౌకర్యాలు యాజమాన్యం కల్పించట్లేదని తల్లిదండ్రులు ఆవేద వ్యక్తం చేస్తున్నారు. డాన్ బాస్కో స్కూల్లో టాయిలెట్లు సరిగా లేవని ఆటలు ఆడుకోవడా నికి గ్రౌండ్ సౌకర్యం కూడా



లేదని ఒకే క్లాసులో 50 మంది పిల్లలను కూర్చోబెట్టి విద్యను బోధిస్తున్నారని ఏ సెక్షన్ బి సెక్షన్ లను చెయ్యమని అడిగిన పట్టించుకోవడం లేదని విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు తెలిపారు. పదవ తరగతి 12 వ తరగతి పాసైన విద్యార్థులతో ఉపాధ్యాయులుగా విద్యాబోధన చేస్తున్నారని పిల్లలకు క్రీడలు ఆడటానికి పి ఈ టి టీచర్ కూడా లేదు అని డైట్, బీఎడ్ ఉత్తీర్ణతలైన ఉపాధ్యాయులు ఒక్కరు కూడా లేరని జూన్ స్కూల్ ప్రారంభం సమయంలో కేరళ టీచర్ల తో విద్యాబోధన అని తప్పుడు ప్రచారాలు చేశారన్నారు.. వర్షాలు పడితే స్కూల్ చుట్టుపక్కల బురద నీళ్లతో నిండుతుందని ప్రార్థన చేయడానికి కూడా స్థలం లేకుండా స్కూల్ నడుపుతున్నారని మండల ఎంఈఓ కు చెప్పిన పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా డాన్ బాస్కో స్కూల్ పై జిల్లా అధికారి డీఈవో చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఈనెల 15న ప్రత్యేక లోక్ అదాలత్

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవాని చంద్ర





**సంగారెడ్డి, నవంబర్ 1, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** ఈ నెల 15-11-2025న ప్రత్యేక లోక్ అదాలత్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర శనివారం జిల్లా కోర్ట్ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ నెల 15-11-2025న జరగబోయే ప్రత్యేక లోకఅదాలత్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, సమన్వయ చర్యలు మరియు కేసుల గుర్తింపు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సమావేశానికి గౌరవనీయ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి-కమ్-చైర్‌పర్సన్, జిల్లా న్యాయ సేవా అధికారం శ్రీమతి జి. భవాని చంద్ర గారు అధ్యక్షత వహించగా, జిల్లా న్యాయ సేవా అధికారి కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య కూడా పాల్గొన్నారు.సమావేశంలో జిల్లా పోలీసు కార్యాలయ ప్రతినిధులు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, కోర్టు లైజన్ అధికారులు మరియు జిల్లా న్యాయ సేవా అధికార సిబ్బంది పాల్గొన్నారు. గౌరవనీయ చైర్‌పర్సన్ మాట్లాడుతూ, లోకఅదాలత్ ప్రజలకు వేగవంతమైన, తక్కువ వ్యయంతో మరియు సయోధ్య పద్ధతిలో న్యాయం అందించే వేదిక అని పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల భారాన్ని తగ్గించడంతో పాటు ప్రజలకు శాంతియుత పరిష్కారం లభించడం లోకఅదాలత్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పోలీసు శాఖ సహకారం వల్ల సమాజంలో న్యాయ అవగాహన పెరిగి, వివాదాలు సయోధ్య పద్ధతిలో పరిష్కారం పొందుతాయని గమనించారు. చైర్‌పర్సన్ పోలీసు అధికారులకు సూచిస్తూ, ప్రతి పోలీస్ స్టేషన్ స్థాయిలో సయోధ్య సాధ్యమైన కేసులను ముందుగానే గుర్తించి వాటి జాబితాలు సిద్ధం చేయాలని, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, చిన్నపాటి వివాదాలు, కుటుంబ సంబంధిత మరియు మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్ కేసులను ప్రాధాన్యతగా గుర్తించాలని అన్నారు. మహిళా, కుటుంబ, పొరుగు లేదా సామాజిక వివాదాల విషయంలో ముందుగా మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారం సాధ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ స్థాయిలో ప్రజా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలను లోకఅదాలత్‌లో తమ కేసులు పరిష్కరించుకోవడానికి ప్రోత్సహించాలని అన్నారు. చైర్‌పర్సన్ గారు పోలీసు శాఖ సహకారం లేకుండా లోకఅదాలత్ విజయవంతం కాదని స్పష్టం చేశారు. అందువల్ల అన్ని స్థాయిలలో సమన్వయం, క్రమశిక్షణ మరియు ప్రజా ప్రయోజనం దృష్ట్యా కృషి చేయడం అత్యవసరమని తెలిపారు. ఆమె ప్రత్యేక లోకఅదాలత్‌లో చెక్కు బౌన్స్ కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, పెండింగ్ సివిల్ సూట్లు, కుటుంబ మరియు వైవాహిక వివాదాలు, మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్ కేసులు, బ్యాంకు రికవరీ మరియు ఇతర సయోధ్య సాధ్యమైన కేసులను పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని వివరించారు. గౌరవనీయ చైర్‌పర్సన్ గారు పోలీసు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి కేసు సయోధ్య ద్వారా పరిష్కారం పొందితే అది రెండు పక్షాలకూ లాభదాయకం అవుతుందని, ప్రజల న్యాయ సమస్యలను కోర్టు వరకు రాకుండానే శాంతియుత పద్ధతిలో పరిష్కరించడం ద్వారా సమాజంలో న్యాయం మరియు నమ్మకం బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ప్రత్యేక లోకఅదాలత్ విజయవంతం కావడానికి పోలీసు శాఖ పూర్తి సహకారం అందించాలని ఆమె పిలుపునిచ్చారు. సమావేశంలో పాల్గొన్న పోలీసు అధికారులు గరిష్టంగా సయోధ్య సాధ్యమైన కేసులను గుర్తించి లోకఅదాలత్‌కు పంపించేందుకు మరియు ప్రజా అవగాహన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. చివరగా గౌరవనీయ చైర్‌పర్సన్ గారు పోలీసు శాఖకు ధన్యవాదాలు తెలుపుతూ, జిల్లా న్యాయ సేవా అధికారం తరఫున అన్ని విధాల సహకారం అందిస్తామని పేర్కొన్నారు.ప్రజలు తమ కేసులను లోకఅదాలత్‌లో సయోధ్య పద్ధతిలో పరిష్కరించుకోవాలనుకుంటే, జిల్లా న్యాయ సేవా అధికారం, సంగారెడ్డి కార్యాలయాన్ని లేదా సంబంధిత కోర్టు న్యాయ సేవా కేంద్రాన్ని సంప్రదించవచ్చునని తెలిపారు.

## సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### వట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి శేషారెడ్డి



**అల్లాదుర్గం నవంబర్ 01 (ప్రజాజ్యోతి)**
అల్లాదుర్గం.. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి తెలిపారు. అల్లాదుర్గం మండల పరిధిలోని చేవెళ్ల పరిధిలోని కోదండరామ కాటన్ మిల్లు లో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని శనివారం సంబంధిత అధికారులతో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరుగాలం కష్టించి పండించిన పత్తి పంటలకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం సీసీఐ ద్వారా రైతులకు మేలు చేకూరుస్తుందన్నారు. దళారీల చేతుల రైతులు మోసపోకుండా పత్తి పంటకు మద్దతు ధర ఇచ్చి రైతులు నష్టపోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రైతు సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని సిసిఐ కొనుగోలు కేంద్రాలలో పత్తిని విక్రయించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేషారెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి సునీల్, సిపిఓ సయ్యద్, కోదండరామ స్పిన్నింగ్ మిల్ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వాముల భారీ ర్యాలీ

### -శ్రీ స్వామియే శరణమయ్యప్ప అని కీర్తనలు, భజనలు



**సంగారెడ్డి , నవంబర్ 1 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** సంగారెడ్డి లో శ్రీ అయ్యప్ప స్వాములు, భజనలు కీర్తనలతో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో శ్రీ అయ్యప్ప స్వామి మాలలు ధరించిన స్వాములు పాల్గొనడం కాకుండా భక్తిపార విషయంతో పాటలతో, ఆటలతో భక్తులను ఆకట్టుకున్న సంఘటన సంగారెడ్డి పట్టణంలో జరిగింది. స్వాములంతా శ్రీ స్వామియే శరణమయ్యప్ప అని పాటలు పాడుతూ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందలాదిగా అయ్యప్ప స్వాములు వారి వెంబడి భజనలు కీర్తనలు చేస్తూ సూపర్ లో నా కట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ అయ్యప్ప గురు స్వాములు , అయ్యప్ప స్వాములు, కూన వేణుగోపాల్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయాలలో ప్రత్యేక పూజలు అన్నదానం

**కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్1** మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవీర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఆలయ పూజారి మెట్టు రాములు శర్మ ఉదయం పంచామృత అభిషేకం, చందనలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీం ర్థప్రసాలను అ ం ది ం చా ర ు . ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ దూల్ పెట్ ఎన్నారై లండన్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ,సీరినేని బాలకిషన్ రావు,కుమారుడు, కుటుంబ సభ్యులు, పట్లోరి ఫౌండేషన్ బాలకిషన్ రావు తిరుపతిరావు, లింబాద్రి రావు కుటుంబ సభ్యులు ఎన్ఆర్ఐ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తుమ్మలి చంద్రశేఖర్కుటుంబ సభ్యులు షాపూర్ నగర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో అన్నదానం సందర్భంగా మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచ నాలు అందజేసి భగవత్ కార్య క్రమాల్లో అందరు

## కొండాపూర్ నూతన ఎంపీడీవో గా పదవి బాధ్యతలు చేపట్టిన ఎన్.సౌమ్య.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల నూతన ఎంపీ డీవో గా నాయబు సౌమ్య బాధ్యతలు స్వీకరిం చారు. మన్న నృల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంచేందర్, మాజీ ఉప సర్పంచ్ మల్లేష్ స్వాగతిస్తూ ఆమెను శాలువా తో ఘనంగా శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా వచ్చిన ఎంపీడీవో మాట్లాడుతూ తెలిపార ఈ సందర్భంగా నూతనంగా వచ్చిన ఎంపీడీవో మాట్లాడుతూ అందరూ విధులలో పారదర్శకంగా పనిచేయాలన్నారు. ముఖ్యంగా గ్రామాలలో పారిశుద్ధ్య పనులపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి అంటువ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకై బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ చేయిస్తూ చర్యలు చేపట్టాలన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మనమందరం విధులలో అలసత్వం వహించ కుండా సమయానికి కార్యాలయాలకు వెళ్లేలా చూసుకోవాలన్నారు.